జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

సోమవారం, జనవరి 26, 2025 పేజీలు: 7








## సోమశిల సౌందర్యం.. పర్యాటకానికి

# మణిహారం

--మంత్రి జూపల్లి కృష్ణారావు
--సోమశిల నుంచి - ఎకో పార్కు వరకు బోటులో విహరించిన మంత్రి



**నాగర్ కర్నూల్ జనవరి 25**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నల్లమల అడవుల మధ్య కృష్ణమ్మ ఒడిలో ఒదిగి ఉన్న సోమశిల పర్యాటక కేంద్రం ఆధ్యాత్మికతకు, ప్రకృతి ప్రేమికులకు అద్భుతమైన మణిహారామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన సోమశిల ఎకో టూరిజం పార్కును సందర్శించారు. వ్యూ పాయింట్ నుంచి కృష్ణా నది, ప్రకృతి అందాలను వీక్షించారు. ఈ సందర్భంగా సోమశిల తీరం నుంచి ఎకో పార్కు వరకు మంత్రి బోటులో విహరించారు. అక్కడి ప్రకృతి అందాలను, అటవీ, పర్యాటక శాఖ కల్పిస్తున్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సోమశిల - శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్స్ లో ప్రకృతి అందాలు పర్యాటక ప్రేమికుల్ని సరికొత్త అనుభూతిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇక్కడి వ్యూ పాయింట్ వద్ద ప్రకృతి దృశ్యాలు పర్యాటకులను

-మిగతా 2లో..

## ఓటు హక్కు వినియోగించుకోవడంలో

# పల్లె జనం ఆసక్తి

-రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



2 లో

## కుంటలో పడి ముగ్గురు

# విద్యార్థులు మృతి

**నాగర్ కర్నూల్ : జనవరి 25 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోనిముచ్చర్లపల్లి గ్రామంలో ఆదివారం విశాదం చోటుచేసుకుంది.సాగునీటి కుంటలో పడి గ్రామానికి చెందిన సిరి (14),శ్రీ మన్యు (14),రంగారెడ్డి జిల్లారావిర్యాల గ్రామమానికి చెందిన స్నేహ(15) అనే ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.నీటికుంటలో పడిన ఒకరిని కాపాడబోయి మిగితా ఇద్దరు కూడా మునిగి మృతిచెందారు.ఈ విశాద సంఘటనతో గ్రామంలో విశాదఛాయాలుఆలమకున్నాయి.

2 లో



## ప్రణాళికబద్ధంగా

# గ్రామాల అభివృద్ధి

ఎంపీ డీకే అరుణ




2 లో

## ప్రజాస్వామ్యంలో... ఓటు వజ్ర ఆయుధం లాంటిది

-తప్పక వినియోగించుకోవాలి
-ఓటింగ్ లో పాల్గొని భవితను నిర్దేశించుకోవాలని హితవు
-జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్

2 లో



# సోమశిల సౌందర్యం.. పర్యాటకానికి మణిహారం






కట్టిపడేస్తాయని, ముఖ్యంగా ఎకో పార్కు పరిసరాల్లోకి అప్పుడప్పుడు పులులు వంటి వన్యప్రాణులు రావడం ఇక్కడి పర్యాటకానికి మరింత ఆకర్షణను తెస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు, దేశ విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించేలా సోమశిలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.సోమశిల ప్రాంతం కేవలం విహారకేంద్రంగానే కాకుండా 15 శివాలయాల సముదాయంతో ఆధ్యాత్మిక క్షేత్రంగానూ అలరారుతోందని ఆయన గుర్తు చేశారు. పర్యాటకుల సౌకర్యార్థం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ టీజీటీడీసీ సోమశిల నుండి శ్రీశైలం వరకు ఐదు గంటల పాటు సాగే ప్రత్యేక బోటింగ్ సేవలను అందిస్తోందని, ఈ ప్రయాణంలో నదీ తీర అందాలను చూస్తూ సాగే ప్రయాణం మధురానుభూతిని కలిగిస్తుందని చెప్పారు.

ఈ ప్రాంతంలో ఉన్న హరిత - మృగవాణి రిసార్ట్స్ పర్యాటకులు బస చేయడానికి అద్భుతమైన వసతి కల్పిస్తున్నాయని, సమీపంలోని మల్లెల తీర్థం, పాలధార, పంచదార వంటి జలపాతాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పర్యాటక సంపదను ప్రపంచానికి పరిచయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆయన వెంట జిల్లా అటవీశాఖ అధికారి పర్యాటక అధికారి సిబ్బంది తదితరులు ఉన్నారు

## ప్రజాస్వామ్యంలో... ఓటు వజ్ర ఆయుధం లాంటిది

నాగర్ కర్నూల్ జనవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

భారత రాజ్యాంగం స్ఫూర్తితో ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని నాగర్ కర్నూల్ రెవిన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ అన్నారు. అదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ పి అమరేందర్ హాజరయ్యారు.నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ సందేశాన్ని చదివి వినిపించారు.ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కునువినియోగించుకుంటామని జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి సీతారాం నాయక్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ.. దేశ ఉజ్వల భవిష్యత్తుకు ఓటే ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిజాయితీగావినియోగించుకోవాలన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత్ గుర్తింపు పొందిందని, జాతీయస్థాయిలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓటర్ల ప్రధాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాలన్నీ విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్యానికి మన దేశం ఒక ప్రత్యేక గుర్తింపు పొందింది అన్నారు. 1951లో ప్రారంభమైన తొలి సాధారణ ఎన్నికల నుంచి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, ఓటు హక్కు విలువ, ప్రాధాన్యతను విద్యార్థులకు ఆయన ప్రత్యేకంగా గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఈసారి మై ఇండియా - మై ఓటు నినాదంతో ఓటర్లను చైతన్య పరుస్తోందని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని సూచించారు. పలు దేశాలలో ఓటింగ్ లేకుండా నియంతృత్వ



పాలన జరుగుతోందని, అందుకు భిన్నంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ భారత దేశంలో స్థానిక సంస్థలు మొదలుకుని పార్లమెంటు వరకు క్రమం తప్పకుండా పకడ్బందీగా ఎన్నికలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని అదనపు కలెక్టర్ సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం 1951లో అక్షరాస్యత తక్కువ ఉన్న సమయంలోనూ అందరినీ ఓటింగ్ లో భాగస్వామ్యం చేసేందుకు అప్పటి భారత ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్ నేతృత్వంలో ఎలక్షన్ సింబల్ ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, రానున్న మున్సిపల్ ఎన్నికలను కూడా అదే స్ఫూర్తితో నిర్వహించాలని, ఓటర్లు విధిగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని సూచించారు.18 ఏళ్ళు నిండిన వెంటనే ఓటరుగా నమోదు అయ్యేలా ఎలక్షన్ కమిషన్ యువతకు వెసులుబాటు కల్పించిందని సూచించారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. జాతి, కుల, మత, లింగ, వర్ణ భేదాలు, బడుగు, బలహీన వర్గాలు అనే తేడా లేకుండా పద్దెనిమిదేళ్లు దాటిన పౌరులందరికీ రాజ్యాంగం ఓటు హక్కును ప్రసాదించిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. కొత్త ఓటర్లకు ఎన్నికల గుర్తింపు కార్డు అందజేశారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలు పోటీల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బూత్ స్థాయి పోలింగ్ అధికారులకు సన్మానం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని సుజాత, జిల్లా పశు వర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకోవడంలో పల్లె జనం ఆసక్తి




మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 25 (ప్రజా జ్యోతి): ఓటు హక్కు వినియోగించడంలో పల్లెటూరు జనాలు చూపించినంత ఆసక్తి పట్టణాలలో ఉన్న ప్రజలు కానీ చదువుకున్న వాళ్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపడం లేదని ఎన్నికల సమయంలో పట్టణాల కంటే గ్రామాల్లోనే ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదవుతుందని చదువుకున్నవారే ఓటింగ్ కి దూరంగా ఉండడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని మంత్రి వాకిడి శ్రీహరి అన్నారు.

ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని ఓటు యొక్క విలువను తెలియజేస్తూ విద్యార్థులు,యువకులచే "మన ఓటు -మన హక్కు" అంటూ నినాదాలతో సైకిల్ తొక్కి ర్యాలీని ప్రారంభించారు. పల్లెటూరులో సామాన్య జన సైతం 90 శాతం ఓటు హక్కును వినియోగించుకుంటారని పట్టణంలో ఎంత చదువుకున్న వాళ్ళు ఉన్న ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆసక్తి చూపడం లేదని, ఓటు హక్కు అంటే మనం బ్రతికున్నామని దానికి నిదర్శనమని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూత్ లో 70 శాతం 90 శాతం వరకు పల్లెటూరులో జనాలు ఓటు హక్కును వినియోగించుకోవడంలో చూపుతున్నంత ఉత్సాహం పట్టణాలలో నివసించే విద్యావంతులు ఓటు హక్కు ప్రాధాన్యత ఇవ్వడం లేదని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నుకునే హక్కు మనకు ఓటు ద్వారా ఇచ్చిందని దానితో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి తలరాతను నిర్ణయించే ఓటర్ల మైన మనము ఓటు హక్కును వినియోగించుకోవడంలో శ్రద్ధ చూపాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకొని ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి,కోళ వెంకటేష్,కట్టా సురేష్,రవికుమార్. ఏఎంసి వైస్ చైర్మన్ గణేష్ కుమార్, సీఐ రాంలాల్ రాథోడ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా గ్రామాల అభివృద్ధి

ధన్వాడ జనవరి 25(ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా ఉమ్మడి పరిధిలోని గ్రామాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని ఎంపీ డీకే అరుణ తెలిపారు ఎంపీ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఎన్?ఆర్?జీఎస్ నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు

ఆదివారం ధన్వాడ మండలంలోని కంసాన్?పల్లి గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు తెలిపారు

వికసిత్ భారత్ లక్ష్యాలలో భాగంగా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుటీర పరిశ్రమలు చిన్న కంపెనీలను ఏర్పాటు చేస్తామని ఆమె చెప్పారు 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమని డీకే అరుణ పేర్కొన్నారు

ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తోందన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం తప్పుడు దని ఆమె ఆరోపించారు

ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు సత్య యాదవ్ రతంగ్ పాండ్రెడ్డి పగడికుల శ్రీనివాసులు కంసాన్?పల్లి సర్పంచ్ గౌడ్ వరలక్ష్మి ధన్వాడ సర్పంచ్ పీ జ్యోతి కిష్టాపురం సర్పంచ్ కొండయ్య మంత్రోనిపల్లి సర్పంచ్ రవికుమార్ లింగంపల్లి తాండ సర్పంచ్ రాందాస్

## సూర్యనారాయణ స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు







**నాగర్ కర్నూల్: జనవరి 25ప్రజా జ్యోతి**

తాడూరు మండల పరిధిలోని భలాన్ పల్లెలోరథసప్తమిని పురస్కరించుకొని సూర్యనారాయణస్వామి వారి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేరాజేష్ రెడ్డి,సరిత రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు,గ్రామస్థులు వారికి ఘనస్వాగతం పలికారు.ఈ కళ్యాణంలోమండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# సమగ్ర గ్రామాభివృద్ధే లక్ష్యం

### గార్లపల్లి సర్పంచ్ బి.ఈశ్వరప్ప.

**మునిపల్లి జనవరి 25 (ప్రజా జ్యోతి):**

సమగ్ర గ్రామాభివృద్యే లక్ష్యం అని గార్లపల్లి సర్పంచ్ బి ఈశ్వరప్ప స్పష్టం చేశారు. ప్రజాజ్యోతి ఆదివారం రోజున గార్లపల్లి గ్రామాన్ని సందర్శించగా ఈ సందర్భంగా సర్పంచ్ బి ఈశ్వరప్ప మాట్లాడుతూ,గత 30 సంవత్సరాలక్రింద సింగూరు ప్రాజెక్టులో మా పూర్వ గ్రామము మునిగి పోయిందని తర్వాత సింగూరు ప్రాజెక్టు పునరావాస గ్రామంగా కొత్తగా ఏర్పడిందని తెలిపారు. అప్పుడు గ్రామంలో వేసిన రోడ్లు,డ్రైనేజీ, ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నట్లు తెలిపారు.రోడ్లు ఎక్కువశాతం డ్యామేజీ అయ్యాయని వివరించారు.వాటన్నింటినీ మంత్రి దామోదర్ రాజా నరసింహ సహకారంతో అవసరమైన నిధులను మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అలాగే ప్రజలకు అవసర మైనచోట్ల త్రాగునీటి సమస్య తీరుతామన్నారు.గ్రామములో చదువుకొన్న యువతీయువతులకు గుర్తించి అర్హులైన వారికి ప్రభుత్వ,ప్రవేట్ ఉద్యోగాలు సాధించేందుకు అవసరమయ్యే సలహాలు సూచనలు ఇస్తామని,ఇండస్ట్రియల్, పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగాలకల్పనకు ప్రయత్నిస్తామని తెలిపారు.గ్రామంలో విద్యాభివృద్ధికి హైస్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రస్తుతం అప్పర్ ప్రైమరీ స్కూల్ కొనసాగుతుందని అన్నారు.గార్లపల్లి గ్రామము పూర్తిగా వ్యవసాయము, వ్యవసాయ ఆధారిత పశుపోషణ ,కూలి నాలి చేసే ప్రజలు గ్రామంలో ఉంటారని అన్నారు.వ్యవసాయ అభివృద్ధికి గాను,వ్యవసాయ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కూడా పొందేలా సంబంధిత అధికారులకు చెప్పి వారి సేవలు అందించే ప్రయత్నం చేస్తూ పంటల దిగుబడులు అధికంగా రైతులు పొందేలా చేస్తామని వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చే వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీల్లో అందించేలా ముందుకు తీసుకెళ్తానని చెప్పారు . గ్రామములో యువత ,ప్రజలు,మద్యానికి దూరంగా ఉండేలా,కుటుంబాలు సుఖసంతోషాలతో,ఆయు ఆరోగ్యాలతో, ఆర్థికంగా,ఉండేలా అవగాహన కల్పిస్తామని అన్నారు.గ్రామము లోని ప్రజలందరూ కలిసికట్టుగా ఉంటారని మరింత కలిసి కట్టుగా ఉండాలని గ్రామము ఉన్న స్తితి నుంచి ఉన్నత స్థితికి వచ్చేలా గ్రామ ప్రజలు అధికారులు ,మీడియా సహకారం అందించాలని పిలుపు ఇచ్చారు.



## తాటిపల్లిలో ఊరపందుల స్థైర్యవిహారం .

**మలమూత్ర విసర్జనతో పరిసరాలు కలుషితం.**
**ప్రజలుమెదడు వాపు,విసరోగాల భారిన పడే ప్రమాదం.**
**సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి.**

**మునిపల్లి జనవరి 25 (ప్రజాజ్యోతి):**

మునిపల్లి మండల పరిధి లోని తాటిపల్లి గ్రామములోగల బీ సీ కొత్త కాలనీల్లో ఊర పందులు స్థైరవిహారం చేస్తున్నాయి. గత ఏడాది కాలం నుండి బీ సీ కొత్త కాలనీల్లో కలియ తిరుగుతూ రాత్రింబవళ్ళు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ప్రజలు చెపుతున్నారు.పరిసర ప్రాంతాల్లో మలవిసర్జన చేస్తున్నాయని,పరిశుభ్రమైన కాలనీలను పరిశుభ్రం చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిసరాల అపరిశుభ్రత కారణంగా ప్రజలు అనేక రకాల రోగాల భారిన పడుతున్నారని అంటున్నారు.గతంలోకొన్ని సంవత్సరాలక్రిందట జిల్లాలోని అనేక ప్రాంతాల్లో కూడా ఇలాగే ఊర పందులు కారణంగా పలుచోట్ల ప్రజలు విష రోగాలు,మెదడు వాపు రోగాల భారిన పడుతున్నారని ఆరోగ్య శాఖ గుర్తించి గ్రామాల లోని ఊర పందులను నివారించటం జరిగిందని అప్పటి నుంచి గ్రామాలు పరిశుభ్రంగా,ఆరోగ్యంగా ఉంటూ ప్రాణాంతకమైన రోగాల భారిన పడకుండా స్థానిక మండల,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు శ్రద్ధావహించాలని,ఊర పందుల బెడద నుండి ప్రమాదకర వ్యాధులకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## శివదీక్ష స్వాములకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్ : జనవరి 25 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగాగల శివాలయంలో రథసప్తమినిపురస్కరించుకొని ఆదివారం శివదీక్షలో ఉన్నశివ స్వాములకు మడితో కూడిన అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఆకారపు వంశీయులు మరియు వారి కుటుంబ సభ్యులు మహాశివరాత్రి పర్వదినం వరకు నిత్యం శివ దీక్ష స్వాములకు మధ్యాహ్నం శివదీక్ష గురు స్వామి వండిన మడితో కూడిన అన్న ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు వారుతెలిపారు.కార్యక్రమంలో ఆకారపు శంకరయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు బి.వేణుగోపాల్,శివగౌడ్,రామస్వామి,సాయిరాం,ఆకారపు స్వప్న,గిరి,శివ స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

## హన్మాయక్ తాండలో సర్పంచ్,వార్డ్ మెంబర్లకు ఉద్యోగుల సన్మానం



నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని హన్మాయక్ తాండ గ్రామంలో గ్రామ పాలక మండలికి చెందిన సర్పంచ్ రాజునాయక్,ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ,గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు--ఉద్యోగులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

## జిల్లా ఎంపీడీఓ సంఘం అధ్యక్షుడుగా నర్వ ఎంపీడీఓ పి శ్రీనివాస్.

**నర్వ జనవరి 25 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ.:మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా నర్వ ఎంపీడీఓ పి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల నర్వ ఉపాధి సిబ్బంది.పంచాయతీ కార్యదర్శిలు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఉద్యోగుల సమస్యలపై ఆయనకు ఉన్న పట్టును గుర్తించి అప్పగించారని పలువురు అభిప్రాయ పడ్డారు.నర్వ ఏపీఓ గౌరిశంకర్ గౌడ్.ఏపీఎం రాఘవేందర్.కార్యాలయ సిబ్బంది.టెక్నికల్ అసిస్టెంట్ లు గోపాల్.రవి.శ్రావణి మరియు ఉపాధి సిబ్బంది.పంచాయతీ కార్యదర్శిలు వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.



# 12 వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట జనవరి 25 ప్రజాజ్యోతి:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు కాని హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మఠం బిక్షపతి. ఆదివారం 12వ వార్డులో ఇంటింటికి తిరిగి ఎన్నికల గ్యారంటీ ప్రకారం ఇవ్వాల్సిన కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను అందజేసి జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు వారు తెలియజేస్తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మహిళాలకు 2500 వృద్ధులకు వితంతులకు 4000 దివ్యాంగులకు 6000. ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం. విద్యార్థినిలకు స్కూటీ. రైతుబంధు. రుణమాఫీ. యువతకు నిరుద్యోగ భృతి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్. రైతు కూలీలకు . ఆటో కార్మికులకుసంవత్సరానికి 12000. సంక్షేమ పథకాల పేర్లు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఏం పెట్టుకొని ఓట్లు అడుగుతారో ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతోగెలిపించి మున్సిపల్ పై గులాబీ జెండా ఎగురవేయాలి అన్నారు. ఇంటింటికి తిరిగి బాకీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న. చింత సాయినాథ్. ఆత్మకూరు నాగేష్. శ్రీధర్ రెడ్డి. అక్బర్ హుస్సేన్. మక్సుద్. తదితర పార్టీ శ్రేణులు.





# ఉల్లాసంగా ఉత్సాహంగా ఎస్ఎస్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సదాశివపేట జనవరి 25 ప్రజాజ్యోతి**
ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేట 1994- 95 10వ తరగతి విద్యార్థుల మిత్రబృందం ఆత్మీయ సమ్మేళనం స్థానిక బసవ సేవాసదనలో ఆదివారం ఎంతో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా 31 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు నేర్పించినటువంటి ఉపాధ్యాయులందరికీ పాద పూజ చేసి ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను స్మృతులను చిలిపి చేష్టలను మిత్రులందరికీ గుర్తు చేసుకుంటూ ఎంతో ఉల్లాసంగా సాయంత్రం వరకు గడిపారు ఈ కార్యక్రమంలో పిల్లోడి విశ్వనాథం సిహెచ్ విశ్వేశ్వర్, ఏ.మల్లేశం, పి. శివకుమార్, పి. గోవర్ధన్ రెడ్డి, కే. శ్రీనివాస్,జి.వీరేశం,వి. సురేష్,పి.శ్రీకాంత్ మొదలగు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ టిఆర్‌పి చైతన్య బాట

## కోత్లాపూర్‌లో టీఆర్పీ చైతన్య బాట భారీగా చేరికలు

**మునిపల్లి జనవరి 25 ప్రజాజ్యోతి:**
కోత్లాపూర్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ “చైతన్య బాట” కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు యువకులు, మహిళలు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై భారీగా చేరారు.

ముఖ్య అంశాలు:

ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శ: రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ?2500 మహిళా భృతి, ?500 గ్యాస్ సిలిండర్, పెన్షన్ల పెంపు మరియు రైతుబంధు అమలులో విఫలమైందని విమర్శించారు.లక్ష్యం 2028: లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఓటు గుర్తు: రాబోయే ఎన్నికల్లో “కత్తెర” గుర్తును గుర్తుంచుకోవాలని, తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు:



ఈ కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ అధ్యక్షులు రవికుమార్, మునిపల్లి మండలం అధ్యక్షులు యూసుఫ్, అలాగే గ్రామస్తులు ఆనందం, పద్మారావు, ఈశ్వర్, శోభ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేజింతల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన సర్పంచ్ ఆశిరెడ్డి



**సదాశివపేట జనవరి 25.(ప్రజాజ్యోతి):**
మండలంలోని రేజింతల గ్రామంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీలో గ్రామ సర్పంచ్ ఆసిరెడ్డి వారి సభ్యులు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు అందించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేదల సంక్షేమం కోసం మహిళలకు ఉచిత బస్సు.500 వంట గ్యాసు. 200 యూనిట్ల విద్యుత్. సన్న బియ్యం. వంటి అనేక సంక్షేమాల అందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘం సిఏ మరియు డ్వాక్రా సంఘం సభ్యులు గ్రామ ఉప సర్పంచ్ ముక్క గళ్ళ అశోక్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్కయ్య యాదయ్య చిన్న పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ

## -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జనవరి 25ప్రజా జ్యోతి**
తాడూరు మండల పరిధిలోని యత్మతాపూర్గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు







కల్పించడమే కాంగ్రెస్ప్రజా ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని,గ్రామంలోమౌలిక వసతులు కల్పించేందుకు అన్నిరకాలుగాకృషి చేస్తానని అన్నారు.అనంతరం తాడూర్మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో శివాలయంలో నిర్వహించిన శివ స్వాముల మహా పడిపూజకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి మాధవి వెంకటేశ్వర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ రమణరావు,సంభధిత శాఖలఅధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ చైర్మన్ అపర్ణపాటిల్ లకు పార్టీ టికెట్ వచ్చినందుకు వీరశైవ లింగాయత్ సమాజం సన్మానం

**సదాశివ పేట జనవరి 25 ప్రజాజ్యోతి:**
జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో 26వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ కు టిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించడంపై ఎడ్ల బజార్ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గంధిగరాజు వారి సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆమెను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. జరగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజం సభ్యులు అన్ని శెట్టి మల్లేశం. వీర మహేందర్. జయప్రకాష్. రవణప్ప. సతీష్. సుకుమార్. బసవరాజ్. వాసు. సత్యనారాయణ. కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# విద్యారంగంలో అన్ని వర్గాలకు సముచితం స్థానం

-ఇంటిగ్రేటెడ్ గురుకులాలతో పేదలకు నాణ్యమైన విద్య
-అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట విద్య
-25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ గురుకులాలు
-ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి





నాగర్ కర్నూల్ : జనవరి 25(ప్రజా జ్యోతి
సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలను నిర్మిస్తుందని మహబూబ్నగర్ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులనుప్రారంభించారు.అనంతరం మీడియాతోమాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించడమే లక్ష్యంగా ఒకే చోట 25 ఎకరాల విస్తీర్ణంలో 2,400 మంది విద్యార్థులు కుల మతాలకు అతీతంగా చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించడం అభినందనీయమని గత పాలకులుగురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసి వసతులను కల్పించకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమే సమీకృత గురుకులాలని,సువిశాలమైన తరగతి గదులు,హాస్టల్,క్రీడా మైదానాలు ఉంటాయన్నారు.సదరు టెండర్ పొందిన కాంట్రాక్టర్ రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,బిసి విద్యార్థులు అందరూ ఒకే చోట విద్యనుఅభ్యసించడం వల్ల సమాజంలో అసమానతలు తొలుగుతాయని అన్నారు.అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలో 235 కోట్లతో 650 పడకలఆసుపత్రి నిర్మాణానికి గత రెండు రోజుల క్రితమేపనులను ప్రారంభించడం జరిగిందన్నారు.విద్యా వైద్యరంగంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్నిరాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచాలన్నదే తమలక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.అంతకుముందువేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భూమి పూజను నిర్వహించారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు,మాజీ ఎంపీపీ కోటయ్యయాదవ్,బండారు ఇంద్రారెడ్డి,కరుణాకర్ రెడ్డి,కూచకుళ్ల నరసింహారెడ్డి,సర్పంచ్ సత్తారవం లక్ష్మీ కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామప్రజలుపాల్గొన్నారు.

# ఓటర్ల దినోత్సవం పోస్టర్ విడుదల


ఓటు హక్కు ప్రతి ఒక్కరి హక్కు
ప్రజాస్వామ్యానికి పునాది ఓటు
ఓటు అమూల్యమైనది ఓటు ప్రజాస్వామ్య
వ్యవస్థకు ఊపిరి ఓటు ప్రతీ పౌరుని సామాజిక బాధ్యత
ప్రతీ పౌరుడు ఓటరుగా మారాలి ఓటు వేసి
భవిష్యత్తు సమాజాన్ని ఉన్నతంగా నిర్మించాలి
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా
నమోదు చేసుకొందాం
ప్రజాస్వామ్యాన్నిపరిరక్షించుకొందాం
మన భవిష్యత్తుని మనమే నిర్దేశించుకొందాం



కొల్లాపూర్ జనవరి 25 ప్రజా జ్యోతి
కోడేరు మండల పరిధిలో ఉన్న అంగన్వాడి భవనం ఆవరణలో ఎమ్మార్వో ఆఫీస్ స్టాఫ్ అలాగే అంగన్వాడి టీచర్స్ పాల్గొని ఓటర్స్ దినోత్సవం వేడుకల పోస్టర్స్ విడుదల చేశారు. భరతమా తలరాతలు మార్చే హక్కు ఓటు ప్రతి ఒక్కరికి ఒకటే ఓటు హక్కు ఆ ఓటే ప్రధాని నైనా సీఎం నైనా గద్దె దింపే హక్కు ఒక ఓటుకు మాత్రమే ఉంటుంది,జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం ఓటు హక్కును ప్రసాదించింది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ ఓటే భారత దేశ దశ దిశను మారుస్తుంది,అసలు ఓటు హక్కుకు ఏ విధముగా వినియోగించుకోవాలి. ఓటు హక్కు ఏ వయసులో వస్తుంది, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చు. ఇది భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులు ఓటు హక్కు మన రాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధం 18 ఏళ్లు నిల్లిన ప్రతి ఒక్కరూ ఓటర్గా నమోదు కావాలి ఓటు అనేది రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం ఓటు వేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఓటు హక్కు ద్వారా తమకున్న వ్యక్తిని చట్టసభలకు ఎన్నుకుంటారు దీన్ని ఉపయోగించుకోవడం ద్వారా కబుర్లు దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఓటు ఎన్నికలను స్వేచ్ఛగా మన సాక్షిగా ఓటు వేయడమే ఓటురు హక్కు

## ముదిరాజ్ సర్పంచ్ లను సన్మానించిన ప్రజా వైద్యులు డాక్టర్ పగడాల శ్రీనివాస్

కొల్లాపూర్ జనవరి 25 ప్రజా జ్యోతి
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన తెనుగోళ్ళ ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మాన లో పాల్గొన్న,ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాలశ్రీనివాస్.కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని గంగమ్మ గుడి దగ్గర గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన తెనుగోళ్ళ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన.ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.సన్మానంలో తెనుగోళ్ళ వివిధ స్థాయిల నాయకులు,వివిధ మండల తెనుగోళ్ళ సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కొల్లాపూర్ ఎస్సైనీ శాలువతో సన్మానించిన ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవరపాగ ప్రభాకర్



కొల్లాపూర్ జనవరి 25 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ ఎస్ఐ బండారి సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయము చేసుకున్న ఎం ఈ ఎఫ్ జిల్లా కమిటీ ఇట్టి సందర్భంలో ఎస్సై బండారి సురేష్ కు శాలువతో సన్మానించిన ఎం ఇ ఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్షులు దేవరపాక ప్రభాకర్ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కారంగి నరసింహ. కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ విధుల్లో ప్రమోషన్ లో వచ్చి బాధ్యతలను స్వీకరించిన ఎస్సై బండారి సురేష్. అనంతరంలో ఎంఈఎఫ్ జిల్లా కమిటీ డివిజన్ కమిటీ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ బృందం కలిసి కొత్తగా వచ్చిన ఎస్సై బండారి సురేష్ కి సన్మానం చేశారు.కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షులు కారంగినరసింహ.ఉపాధ్యక్షులు స్వామీ.వర్కింగ్ ప్రెసిడెంట్ పి.బాలకృష్ణ కమిటీ సభ్యులు.వినయ్ కుమార్. రాములు. భగవంతు రాజు నరసింహ ఎత్తం వెంకటయ్య నాగస్వామి సంగేం సుధాకర్.రామచంద్రయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడలో సైకిల్ ర్యాలీ



ధన్వాడ జనవరి 25(ప్రజా జ్యోతి)
జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ధన్వాడలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు తహసీల్దార్ సింధూజ ఆధ్వర్యంలో స్థానిక పురవీధుల గుండా ఈ ర్యాలీ సాగిందిఈ సందర్భంగా తహసీల్దార్ సింధూజ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ప్రతి పౌరుడు తన బాధ్యతగా ఓటు వేయాలని ఆమె సూచించారుఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు పంది రామచంద్రయ్య కూరగాయల రామచంద్రయ్య గిర్దవరి శ్రీనివాసులు జీపీవో భాస్కర్ సురేష్?తో పాటు రెవెన్యూ సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారుజాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రెవెన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీ ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించింది

## నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ముగ్గుల పోటీలు

రేవల్లి, జనవరి 25(ప్రజా జ్యోతి) :
నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఆదివారం రోజు స్థానిక కేశంపేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదపల్లి రేవతి సురేష్ గౌడ్ గారు, ఉపసర్పంచ్ బంకల కాశయ్య గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
అలాగే వార్డు సభ్యులు బంకుల దివ్య జ్యోతి గారు, జీపీఓ అధికారి పరమేశ్వర్ గారు, పలస వెంకటయ్య గౌడ్ గారు, పూడూరు నాగ శేషయ్య గారు, బంకల నరసింహ గారు, బంకల పెద్ద వెంకటయ్య గారు, మండల వెంకటయ్య గారు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.
ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ పాల్గొన్న వారిని ప్రోత్సహించారు.



# సోమశిల ఎకో టూరిజం పార్కును సందర్శించిన మంత్రి జూపల్లి





**కొల్లాపూర్ జనవరి 25 ప్రజా జ్యోతి**

నల్లమల అడవుల మధ్య కృష్ణమ్మ ఒడిలో ఒదిగి ఉన్న సోమశిల పర్యాటక కేంద్రం ఆధ్యాత్మికతకు ప్రకృతి ప్రేమికులకు అద్భుతమైన గమ్యస్థానమని పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన సోమశిల ఎకో టూరిజం పార్కును సందర్శించారు ఈ సందర్భంగా సోమశిల తీరం నుంచి ఎకో పార్కు వరకు మంత్రి బోటులో విహరించారు అక్కడి ప్రకృతి అందాలను అటవీ పర్యాటక శాఖ కల్పిస్తున్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సోమశిల – శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్స్ లో ప్రకృతి అందాలు పర్యాటక ప్రేమికుల్ని సరికొత్త అనుభూతిని కలిగిస్తాయని పేర్కొన్నారు ఇక్కడి వ్యూ పాయింట్ వద్ద ప్రకృతి దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయని ముఖ్యంగా ఎకో పార్కు పరిసరాల్లోకి అప్పుడప్పుడు పులులు వంటి వన్యప్రాణులు రావడం ఇక్కడి పర్యాటకానికి మరింత ఆకర్షణను తెస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు దేశ విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించేలా సోమశిలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సోమశిల ప్రాంతం కేవలం విహారకేంద్రంగానే కాకుండా 15 శివాలయాల సముదాయంతో ఆధ్యాత్మిక క్షేత్రంగానూ అలరారుతోందని ఆయన గుర్తు చేశారు పర్యాటకుల సౌకర్యార్థం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ టి.జి.టి.డీ.సీ సోమశిల నుండి శ్రీశైలం వరకు ఐదు గంటల పాటు సాగే ప్రత్యేక బోటింగ్ సేవలను అందిస్తోందని ప్రయాణంలో నదీ తీర అందాలను చూస్తూ సాగే ప్రయాణం మధురానుభూతిని కలిగిస్తుందని చెప్పారు. ప్రాంతంలో ఉన్న హరిత మృగవాణి రిసార్ట్స్ పర్యాటకులు బస చేయడానికి అద్భుతమైన వసతులు సమీపంలోని మల్లెల తీర్థం పాలధార పంచదార వంటి జలపాతాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పర్యాటక సంపదను ప్రపంచానికి పరిచయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని వివరించారు.

# గణతంత్ర వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేయాలి

**-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్: జనవరి 25 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో నేడు(సోమవారం)26న, నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఆదివారం పోలీస్ పెరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు,
అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, వేడుకలను ఘనంగా నిర్వహించాలని విద్యార్థులకు తాగునీరు సరఫరా తదితర అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాల ప్రదర్శన, విద్యార్థుల ద్వారా నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా జరిగేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ప్రకృతి వైజ్ఞానిక యాత్ర

**కొల్లాపూర్ జనవరి 25 ప్రజా జ్యోతి**

విజ్ఞాన దర్శిని ది నెహ్రూ సెంటర్ నేచర్ ఫౌండేషన్ ఆధ్వరంలో జిల్లాలలో నియోజకవర్గాలలో పట్టణ కేంద్రం గ్రామాలలో ప్రకృతి వనరులను నాశనం చేసే విధంగా ప్రభుత్వాలు పరిమిషన్లు ఇస్తున్న ప్రకృతి వనరులను నాశనం చేస్తున్నందుకు, ఆనాటి జోహార్ లాల్ నెహ్రూ స్వతంత్ర రాకముందే 1946లో రాసిన డిస్కవరీ ఆఫ్ ఇండియాలో సైన్స్ టెంపర్ గురించి పరిచయం చేశారని ప్రకృతి వైజ్ఞానిక యాత్ర భాగంలో విజ్ఞాన దర్శిని ది నెహ్రూ సెంటర్ నేచర్ ఫౌండేషన్ యాత్ర కొనసాగిస్తున్నామని.

కొల్లాపూర్ ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి తో ప్రెస్ మీట్ లో మాట్లాడిన విజ్ఞాన దర్శనీ ది నెహ్రూ సెంటర్ నేచర్ ఫౌండేషన్ సమస్త, ఆదం రాజు రాష్ట్ర అధ్యక్షులు. వనపర్తి జిల్లా ఇన్చార్జి మంద ప్రశాంత్. విజ్ఞాన దర్శిని ది నెహ్రూ సెంటర్ నేచర్ ఫౌండేషన్లో జరిగే ప్రకృతి వైజ్ఞానిక యాత్ర 2026 సంవత్సరంలో భాగ్యస్వాములు కావాలని కొల్లాపూర్ తాలూకాలోని గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సంస్థ, అనంతరం ప్రకృతిని కాపాడుకుందాం వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందిద్దాం. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ప్రకృతి ప్రయాణాల గురించి జయరాజ్ మరియు విజ్ఞాన దర్శిని వ్యవస్థాపలు రమేష్ ప్రకృతి వైజ్ఞానిక యాత్ర చేపడుతున్నారు, ఈ సాంస్కృతిక వైజ్ఞానిక యాత్ర జనవరి 27వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు తెలంగాణలోని 33 జిల్లాలో జరుగుతుంది. దేశంలో మత ఉన్మాదం పెరుగుతుంది అన్న విషయం పైన మానవాద పాసిస్తూ పాలనలో నేపథ్యం ఉద్దేశం అంతరించుచున్నది ప్రజల మధ్య చిక్కులు రగులుతున్నందున ఫౌండేషన్ ద్వారా జిల్లాలో ఉన్న ప్రజలు సమానత్వం చేయుటకు నెహ్రు సంస్థ తరఫున ప్రజలకు అవగాహన ప్రచారం జరుగుతున్నది. భారత రాజ్యంలో రాసుకున్న స్వేచ్ఛ సమానత్వం సాంప్రదాయత్వం వ్యవస్థలో ప్రమాదంలో పడబోతున్న సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయశీ కనుమరుగైపోతుందని విజ్ఞాన దర్శిని ది నెహ్రూ నేచర్ సెంటర్ ఫౌండేషన్ ద్వారా అన్ని జిల్లాలలో సంస్థ తరఫున తెలియపరుస్తున్నారు, భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ



స్వతంత్రానికి ముందే 1946లో రాసిన డిస్కవరీ ఆఫ్ ఇండియాలో సైంటిఫిక్ టెంపర్ గురించి ఆనాడే నెహ్రూ సమస్త ను పరిచయము చేశారు, ఆ తర్వాత స్వతంత్ర భారతదేశంలో వైజ్ఞానిక దృకృతం పెంపొందించడానికి సైన్స్ ప్రయోగాలను కూడా చేశారు ఇస్రో బాబా ఆటోమేటిక్ రిసెర్ర్ సెంటర్ వంటి సంస్థలను భిలాయి రూరేలా వంటి భారీ ఉక్కు కర్మ గారాలను నిర్మించారు. ఐఐటీలను ఏర్పాటు చేసి సాంకేతికంగా దేశ అభివృద్ధికి కృషి చేశారు ప్రభుత్వం సైన్స్ సంస్థలన్నింటినీ నాశనం చేస్తుంది వైజ్ఞానిక దృకృతం లేకుండా చేస్తుంది మూడవత్వాన్ని పెద్ద ఎత్తున పెంచి పోషిస్తున్నది. యువతను నిర్వారియం చేస్తున్నది మరోవైపు కార్పొరేట్ శక్తులతో ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రకృతి వనరులన్నింటినీ అప్పగించి పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా ప్రకృతిని నాశనం చేస్తుంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో వైజ్ఞానిక దృక్పథం పెంపొందించడం పర్యావరణ పరిరక్షణ పౌరుల ప్రాథమిక బాధ్యత పాలకులు దీనికి గతంతం కలిగిస్తున్నందున దీన్ని అన్ని జిల్లాల్లో మనమందరం కాపాడాలనే ఉద్దేశంతో అన్ని జిల్లాలలో నినాదాలతో ప్రకృతి వైజ్ఞానిక యాత్రను నిర్వహిస్తున్నాం, జవహర్లాల్ నెహ్రూ 80 సంవత్సరాల వైజ్ఞానిక సంబరాలను విజ్ఞాన దర్శనీని ప్రకృతి విజ్ఞాన యాత్రగా ప్రజల ముందుకు అవగాహన తీసుకొచ్చాం. అన్ని జిల్లాలలో నియోజకవర్గాలలో మండలాలలో గ్రామాలలో ప్రజలు భాగస్వాములు కావాలని నెహ్రూ సెంటర్ నేచర్ ఫౌండేషన్ కోరడమైనది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 25:**

అలంపూర్ నియోజకవర్గం ఐజా మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎనిమిదవ వార్డు భరత్ నగర్ నుండి 17వ వార్డు టీచర్స్ కాలనీ నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరినవారు 8వ వార్డు నుండి ఠాగూర్ తిమ్మప్ప,ఏడవ వార్డు నుండి మాజీ కౌన్సిలర్ నేష వెంకటేష్ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ పోతుల జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి,రైతు సంఘం అధ్యక్షులు మేకల నాగిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.శ్రీధర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు పాల్గొని రాముడు మాట్లాడుతూ.. ఐజ మున్సిపల్ ఎన్నికల లో ప్రతి ఒక్కరు అధికారి పార్టీకే అవకాశం ఇచ్చి ఐజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలనీ లేదంటే గత ఎమ్మెల్యే ఎలక్షన్లో ఎట్లయితే బిఆర్ఎస్ పార్టీ గెలిచిన కూడా అభివృద్ధి కలేదు కాబట్టి మళ్లీ ఐజలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే అభివృద్ధి ఉండే అవకాశం ఉండదని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ఐజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని కోరుకుంటూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలియజేయడం జరిగింది.



## మా ఈడుగోనిపల్లి గ్రామా ప్రజలు బాగుండాలి

**-గ్రామ సర్పంచ్ మంజుల బడేసాబ్ యాదవ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి )జనవరి 25:**

ఆదివారం రోజున కర్నూల్ గణేష్ కార్డియాక్ సెంటర్ మెడికేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ మంజుల బడేసాబ్ యాదవ్ ఆధ్వర్యంలోఅలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం ఈడీగోనిపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు పెద్దలకు ఉచితంగా రక్త పరీక్షలు గుండెకు సంబంధించిన పరీక్షలు రక్త బలహీనత షుగరు బిపి పేద ప్రజలకు ఉచితంగా వైద్యం నిర్వహించడం జరిగినది. అనంతరం గ్రామ సర్పంచ్ మంజుల బడేసాబ్ యాదవ్ మాట్లాడుతూ.. మా గ్రామ ప్రజలు మాకు ఓటేసి మమ్ములను ఆశీర్వదించారు అందుకు మా గ్రామ ప్రజలంతా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ బాగుండాలని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేయించడం జరిగింది యవనస్తులు మరియు పెద్దలు ఆలోచన చేయాలి మన శరీరంలో గుండె బాగుండాలంటే పొగ తాగడం,మద్యం పూర్తిగా మానేయాలి ఎవరైనా ఆరోగ్యానికి గురైతే సమయానికి పరీక్షలు చేయించుకోవాలి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తే జీవితాంతం ఆరోగ్యంగా ఉంటాం అని గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలకు తెలపడం జరిగింది.



# శోభాయానంగా పాలెం వెంకన్న బ్రహ్మోత్సవాలు

-వేలాది భక్తులకు స్వామివారి దర్శనం
-సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు
-భక్తులతో కిటకిటలాడుతున్న వెంకన్న జాతర







**నాగర్ కర్నూల్: 25 జనవరి ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని బిజినపల్లిమండలం పాలెం గ్రామలోని శ్రీ వెంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలు శోభయానంగా జరుగుతున్నాయి రథసప్తమిని పురస్కరించుకొని ఆదివారం భక్తులు వేలాదిగా స్వామివారిని దర్శించుకుని భక్తులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలుసామూహికంగా నిర్వహించారు. భక్తులకు ఆలయ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చినభక్తులకు అన్న ప్రసాద పంపిణీ నిర్వహిస్తున్నారు. ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికిప్రత్యేక అభిషేక పూజలు,రథసప్తమి సందర్భంగా ప్రత్యేక హోమాలు వేద మంత్రోచ్చరణాల మధ్య నిర్వహించారు.భక్తులు స్వామివారికి ముడుపులు తులాభారం,కైంకర్యాలు,వాహన సేవని ప్రత్యేకంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి,కార్య నిర్వహణ అధికారి సిహెచ్ రంగారావు,ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గాడి సురేందర్,మాజీ మండలాధ్యక్షుడుపి.శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్ రామకృష్ణ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,అర్చకులు రామానుజాచార్యులు, జయంత్,అరవింద్,చక్రపాణి,ఆలయం సిబ్బంది శివకుమార్,బాబయ్య,వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొన్నారు.

# స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 25:**

అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పచ్చర్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కాశపోగు బేబీ సునీల్,ఉప సర్పంచ్ దావీదు మెగా ఉచిత కంటి వైద్య కార్యక్రమాన్ని ప్రారంభించింది.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరము ఈ లోకాన్ని చూడాలంటే మన ఇంటికి కరెంటు ఏవిధంగా అవసరం ఉంటుందో అదే విధంగా మన జీవితంలో ఈ ప్రపంచాన్ని చూడాలంటే కన్ను చాలా ప్రాముఖ్యమైనది కన్ను లేకపోతే ప్రపంచాన్ని చూడలేము కాబట్టి మన కన్నులను పరిశుభ్రంగా చేసుకుంటూ ఉండాలి పరిశుభ్రంగా అంటే మన చేతులు ఎప్పటికప్పుడు చేతులు శుభ్రం చేసుకొని కన్నుల మీద తుడుచుకోవాలి లేదంటే పనిచేసిన చేతులతో తుడుచుకుంటే కను పాడవుతుంది అని తెలిపారు.ఉచిత శిబిరంలో దాదాపుగా 700 మంది పాల్గొనగా 100 మందికి మందులు ఇవ్వడం జరిగింది.225 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పరమేష్ నాయుడు,మాదిరెడ్డి, కిరణ్ రెడ్డి,రవి రెడ్డి,పాస్టర్ రత్నం శ్యాం గుంటి వారి బృందం పాల్గొన్నారు.






## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే ఆయుధం

**చిన్నంబావి, జనవరి 25 (ప్రజాజ్యోతి):**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కే అత్యంత శక్తివంతమైన ఆయుధమని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొప్పునూర్ ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు అన్నారు.చిన్నంబావి మండలం కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఎన్నికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ స్థాపించబడిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ రోజును జాతీయ ఎన్నికల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకుని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. యువత చైతన్యంతోనే దేశాభివృద్ధి సాధ్యమని, ఓటు హక్కు సద్వినియోగంతోనే మంచి పాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి పాత్ర, న్యాయమైన ఎన్నికల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుగారు, అంగన్వాడీ కార్యకర్తలు ఖాజాభాను, లక్ష్మి పాల్గొన్నారు.



# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన సత్తా చూపిస్తాం..

**– మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్**



వనపర్తి ప్రతినిధి, జనవరి 25 (ప్రజా జ్యోతి):

జనసేన పార్టీలో యువతకు, విద్యావంతులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, నిత్యం ప్రజల మధ్య ఉండి సేవాభావంతో, జాతీయ స్ఫూర్తితో పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ ప్రేమకుమార్ పిలుపునిచ్చారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని సితార గ్రాండ్ ఫంక్షన్ హాల్?లో ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని జనసేన పార్టీ రాష్ట్ర యూత్ వింగ్ అడ్?హాక్ కమిటీ సభ్యుడు, వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ముకుంద నాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కొందరు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జనసేన పార్టీలో యువతకు, విద్యావంతులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, నిత్యం ప్రజల మధ్య ఉండి సేవాభావంతో, జాతీయ స్ఫూర్తితో పనిచేయాలని ప్రేమకుమార్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లో జనసేన జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా జనసేన నాయకులు సురేష్ యాదవ్, కొడిగంటి సాయి, విజయ్, శరత్, కృష్ణ, రాములు, శ్యామ్, శ్రీను, ఆంజనేయులు, రాజశేఖర్, కావ్య, కురుమూర్తి, మద్దిలేటి, సాయికృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు ముందడుగు

**– బాలల హక్కుల పరిరక్షణలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ కీలక పాత్ర**
**– రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్**


వనపర్తి ప్రతినిధి, జనవరి 25 (ప్రజా జ్యోతి):

బాలల హక్కులను పరిరక్షించడంలో, బాల్య వివాహాల నిర్మూలనలో దేశవ్యాప్తంగా విశేష కృషి చేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థ యానివర్సరీ డే నిర్వహించినట్లు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్?వర్క్?లో భాగస్వామిగా ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. యానివర్సరీ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడంతో పాటు, బాల్య వివాహ నిషేధ చట్టం--2006పై అవగాహన కల్పించి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్?వర్క్?తో భాగస్వామ్యంగా బాలల హక్కుల పరిరక్షణకు ముందడుగు వేస్తున్నామని, ఈ దిశగా ప్రభుత్వ యంత్రాంగం కూడా చురుకుగా పనిచేస్తోందని తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్?వర్క్, ప్రభుత్వంతో కలిసి క్రియాశీలకంగా పనిచేస్తూ 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి, బాల్య వివాహ రహిత భారత్ నిర్మాణానికి పునాదులు వేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ కోఆర్డినేటర్లు అడ్విన్ థామస్, చంద్రశేఖర్, శ్రీలక్ష్మి, అరుణ, కన్నన్ కుమార్, రాజశేఖర్, దివ్యభారతి, ముబిన్, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

## -ప్రతి నియోజకవర్గ కేంద్రాలలో సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం: మంత్రి వాకిటి శ్రీహరి






మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 25 (ప్రజా జ్యోతి): టెక్నికల్ స్కిల్ లేక ఉన్నత చదువులు చదివి నిరుద్యోగంగా ఉన్న యువతకు సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ తీసుకున్న వారికి ఉపాధి చూపుతోందని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ ప్రాంతంలోని యువకులు మహిళలు టెక్నికల్ స్కిల్స్ పెంపొందించేందుకు నేడు ప్రారంభించినటువంటి సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రంలో మొదటి బ్యాచ్ గా ఆరు విభాగాలలో శిక్షణ పొందే యువకుల సెట్టింగ్ ఫీజును తననే చెల్లిస్తానని మంత్రి సంబంధిత ఎండితో అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని
ఎంపీపీ కార్యాలయం ఆవరణలో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ రాష్ట్ర ఎం.డి వేణుగోపాల్ రావుతో కలసి మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ ప్రాంతంలో చదువుకున్న ఉపాధి దొరకక ఎందరో విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారందరికీ కూడా శిక్షణ సర్టిఫికెట్ అందించి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక తన పరిధిలో ఉన్న సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని మఖ్తల్ నియోజకవర్గం కేంద్రంలో ప్రారంభించాలని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఎండి వేణుగోపాలరావుతో చేప్పడం అతి తక్కువ సమయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఈరోజు ప్రారంభించుకోవడం సంతోషకరంగా ఉందని మంత్రి అన్నారు. ప్రస్తుతం సెట్విన్ కేంద్రంలో ఆరు విభాగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అందుకు ప్రారంభించిన మొదటి విడతలోనే శిక్షణ పొందిన అభ్యర్థుల ఫీజులను దాదాపు నాలుగు లక్షల ఫీజులను తనే చెల్లిస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రెండు ఎకరాల భూమిని కేటాయించి సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ప్రారంభించి అందరూ శిక్షణ పొందేలా చర్యలు తీసుకుంటానని మఖ్తల్ వేదిక ద్వారా హామీ ఇస్తున్నానని తెలిపారు. సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాలలో శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాంతంలోనే కొన్ని ప్రైవేటు కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించి సెట్విన్ సర్టిఫికెట్ పొందిన ప్రతి ఒక్కరికి ఏదో ఒక కంపెనీలో ఎక్కడో ఒకచోట ఉద్యోగం కల్పించే బాధ్యత తాను చేసుకుంటానని మంత్రి అన్నారు. ఇప్పటికే 150 ప్రైవేటు కంపెనీలతో ఈ ప్రాంతంలో జాబ్ మేళా నిర్వహించేందుకు చర్చలు జరపడం జరుగుతుందని, ప్రతిసారి 30 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. మఖ్తల్ నుండి దేశ నలుమూలలకు యువకులు వెళ్లి ఉద్యోగం చేసుకునే విధంగా ఈ ప్రాంతాన్ని తీర్చి దిద్దుతాన్ని మంత్రి హామీ ఇచ్చారు.
రాష్ట్రంలో ఇప్పటి వరకు 23 సెట్విన్ శిక్షణ కేంద్రాలు ఉన్నాయని మఖ్తల్ లో 31 ప్రారంభిస్తున్నామని త్వరలో ప్రతి నియోజకవర్గంలో సేట్విన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తున్న మని ఎం.డి వేణుగోపాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్ .స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్. ఎంపీడీవో రమేష్ .డిఆర్డిఏ అధికారి మొగల్ ప్ప,మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి,కోళ వెంకటేష్,కట్టా సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచరుకు బెస్ట్ బి ఎల్ వో అవార్డు



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 25 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గ బెస్ట్ బి ఎల్ వో గా మఖ్తల్ మండలం మధ్వార్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ వడ్ల రాజేశ్వరికి బెస్ట్ బి ఎల్ వో అవార్డును జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ప్రశంస పత్రాన్ని అందచేశారు. ఆదివారం16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వారి పరిధిలో ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు నిర్వహణలో శ్రద్ధ కనపరిచిన బి ఎల్ వో లకు నియోజక వర్గం ఉత్తమ వి ఎల్ వో ఎంపికలో మఖ్తల్ మండలంలోని మాధ్వార్ గ్రామానికి చెందిన వడ్ల రాజేశ్వరిని ఎంపిక చేయడం జరిగింది. ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఉత్తమ బీఎల్లోగా ప్రశంస పత్రాన్ని వడ్ల రాజేశ్వరికి అందజేశారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

## స్వామి వారికి గండ దీపాలు



కల్వకుర్తి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :
కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఊరుకొండ మండల పరిధిలోని తిమ్మన్నపల్లి గ్రామంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం శకట ఉత్సవం బండ్లు తిప్పి, స్వామి వారికి గండ దీపాలు సమర్పించి, స్వామివారిని భక్తులు వేడుకున్నారు. దేవాలయం ప్రాంగణంలో స్వామివారి నామస్మరణ మార్మోగింది.అనంతరం అర్చకులు కుమారస్వామి భక్తులకు అర్చన చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతర్ల రేణమ్మ తిరుపతయ్య, ఉపసర్పంచ్ జిడ్డు కవిత వెంకటయ్య, వార్డు మెంబర్ సల్వాది కృష్ణ, మాజీ వార్డు మెంబర్ సల్వాది శేఖర్, భక్తులు శేఖర్, శ్రీను, భద్రయ్య,మేకల రామచంద్రయ్య, సైదులు, ఆంజనేయులు, మల్లేష్, సల్వాది శీవుడు,మహేందర్, ఆంజనేయులు, రామంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మార్వో నాకు సమాచారం ఇవ్వలేదు అందుకే హిటాచిలను సీజ్ చేయలేదు అంటున్న ఎస్ఐ

## -అధికారుల నిర్లక్ష్యం వలన బడా నాయకుల కనుసైకిలో రాత్రిపూట నడుస్తున్న చేపల చెరువులు





అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 25:
బడా నాయకుల అధికారుల అండదండలు చూసుకుని రాత్రి పూట వేస్తున్న చేపల చెరువుల ముఠా.నెల్లూరు జిల్లా కైకలూరుపేట వాసులు
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల సాసనూలు గ్రామ శివారులో శ్రీశైలం నీటిముంపు భూములలో చేపల చెరువులో నిర్మాణం ఆపండి మహాప్రభో అనే కథనం శనివారం స్పందించిన తహసిల్దార్ ఆదేశాల మేరకు వారి సిబ్బంది ఆదివారం.విచారణ చేపట్టారు.ఎర్రవల్లి మండల తాసిల్దార్ ఆదేశాల మేరకు సీనియర్ అసిస్టెంట్.రాజేశ్వరి, ఆర్.ఐ.షంషీర్, కోదండపురం ఎస్సైని విచారణ కోరగా మా కానిస్టేబుల్ ని పంపాను మాకు ఇంతవరకు ఎమ్మార్వో సమాచారం ఏమి ఇవ్వలేదు అందుకే మేము విటాచీలను సీజ్ చేయలేదు గ్రామ సర్పంచ్, రైతుల సమక్షంలో విచారణ జరిపి నివేదిక తహసిల్దార్ కు ఇంతవరకు మా గిరిధావరి నాకుపంపలేదని అని ఎమ్మార్వో తెలిపారు. శుక్రవారం జిల్లా ఫిషరీష్ అధికారిని ఎర్రవల్లి తహసిల్దార్ వెళ్లి అక్కడున్న హిటాచీలను పోలీసుల సాయంతో సీజ్ చేయాలని చెప్పినా కూడా తహసిల్దార్ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నాడని,అక్కడ పనిచేస్తున్న మిషన్లను వెంటనే ఆపాలని,గ్రామ సర్పంచ్ తో పాటు అక్కడున్న రైతులు మొరపెట్టుకున్న అక్కడ భూమి నిర్ధారణ అయ్యేంతవరకు మేము ఎలాంటి చర్యలు తీసుకోబామని అక్కడున్న రైతులకు తెగేసి చెప్పినట్లు ఆ గ్రామ రైతులు తెలిపారు. ఇప్పటికైనా ఎర్రవల్లి తహసిల్దార్ జిల్లా ఫిషరీస్ అధికారిని కలిసి అక్కడ పనిచేస్తున్న మిషన్లను ఆపాలని కోరుతున్న కూడా తమ గోడు అర్థం చేసుకోవడం లేదని, విచారణ పేరుతో తహసీల్దార్ కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న చేపల చెరువును ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని గ్రామ ప్రజలతో పాటు సర్పంచ్ అన్నారు.ఈ విషయం జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్య తీసుకోవాలని వారు కోరారు.